జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
గురువారం 23 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## స్నేహ సొసైటీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్, జడ్జి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్ స్ట్రక్షన్ క్యాలెండర్ 2025ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం తన చాంబర్ లో ఆవిష్కరించారు. అలాగే జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల స్నేహ సొసైటీలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, దివ్యాంగ బాలలు పాల్గొన్నారు.




## అర్హులందరికీ లబ్ధి చేకూర్చేందుకే..

# ప్రజా పాలన గ్రామ సభలు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి సద్వినియోగం చేసుకోవాలని హితవు


**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:నిజామాబాద్, జనవరి 22** : సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధి పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఆర్మూర్ మండలం గోవింద్ పెట్, మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామాలలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఆయా పథకాల కింద అర్హులుగా గుర్తించబడిన వారి ముసాయిదా జాబితాను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారి నుండి అర్జీలను స్వీకరించారు.

## కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటాం

### -ఎంపి అర్వింద్ ధర్మపురి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**

భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. బుధవారం నిజామాబాద్ లోని ఆయన కార్యాలయంలో అర్వింద్ ధర్మపురి బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా పార్లమెంట్




## 43వ డివిజన్ వార్డు సభలో స్థానికుల ఆగ్రహం

**ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులో మాజీ కార్పొరేటర్ విశాలినిరెడ్డి పేరు**

**అధికారులను నిలదీసిన స్థానిక ప్రజలు, కార్పొరేటర్ స్రవంతిరెడ్డి**



# అర్హులందరికీ లబ్ధి చేకూర్చేందుకే ప్రజా పాలన గ్రామ సభలు

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి సద్వినియోగం చేసుకోవాలని హితవు









**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** నిజామాబాద్, జనవరి 22: సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధి పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఆర్మూర్ మండలం గోవింద్ పెట్, మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామాలలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఆయా పథకాల కింద అర్హులుగా గుర్తించబడిన వారి ముసాయిదా జాబితాను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారి నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రామ సభల్లో చదివి వినిపించిన పేర్లు ముసాయిదా జాబితా మాత్రమేనని, ఇందులో అనర్హులు ఉంటే వారి పేర్లను లబ్ధిదారుల జాబితా నుండి తొలగించడం జరుగుతుందన్నారు. అదే సమయంలో ఇంకనూ ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే వారి నుండి దరఖాస్తులు స్వీకరించేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల గ్రామ సభలలో ఎవరైనా దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారు ఈ నెల 24వ తేదీ అనంతరం మండల పరిషత్ కార్యాలయాలలో గల ప్రజా పాలన సేవ కేంద్రాలలో కూడా దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. ఇప్పటి వరకు వివిధ మార్గాల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రూపొందించిన ముసాయిదా జాబితాను ప్రజల పరిశీలన కోసం గ్రామ పంచాయతీ బోర్డులపై అతికించడం జరుగుతుందన్నారు. ముసాయిదా జాబితాలో అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే, అధికారులకు లిఖితపూర్వకంగా లేదా ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని, నేరుగా కూడా సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ముసాయిదా జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురి కావలసిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు గ్రామాలలో అర్హులైన వారు ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునేలా విద్యావంతులు, యువకులు ,గ్రామ పెద్దలు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు.

**సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి**

కాగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని సుంకేట్ గ్రామసభలో స్థానిక ఎస్.ఐ ప్రజలను అప్రమత్తం చేశారు. సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని ఎవరైనా కొత్త ఫోన్ నెంబర్ల నుండి కాల్ చేస్తే, అలాంటి వారిని నమ్మకూడదని, సంబంధిత అధికారులను సంప్రదించి నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్లో బ్యాంక్ ఖాతా నెంబర్లు, ఓటీపీ నెంబర్లు, ఆధార్ కార్డు నెంబర్లు తెలుపవద్దని జాగ్రత్తలు సూచించారు. గ్రామ సభలలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు, మోర్తాడ్ ఎంపీడీఓ బ్రహ్మానందం, తహశీల్దార్ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి లక్పతి తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై టాస్క్ఫోర్స్ దాడి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ నగరంలో గల వినాయక్ నగర్ లోని పంచముఖి హనుమాన్ టెంపుల్ రోడ్ నెంబర్ 7 లోని ఓ ఇంటిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. బుధవారం నిజామాబాద్ ఇంచార్జీ సిపి సింధూశర్మ, టాస్క్ ఫోర్స్ ఇంచార్జి ఎసిపి నాగేంద్ర చారి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ అంజయ్య, సీసీఎస్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడిలో వ్యభిచార గృహం నిర్వాహకులు, ఇద్దరు విటులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. వారి వద్ద నుంచి 6 సెల్ ఫోన్లు, రూ. 5900 నగదు స్వాధీనం చేసుకుని కేసు నిమిత్తం 4వ టౌన్ పోలీసులకు అప్పగించారు.

## ఫీజు రీయెంబర్స్ మెంట్ బకాయిల విడుదల కాని పక్షంలో కాలేజీల నిరవధిక బంద్

### వీసీ యాదగిరి రావు కు వినతి పత్రం ఇచ్చిన ప్రైవేట్ డిగ్రీ యాజమాన్యాలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా బకాయి పడ్డ ఫీజు రీయెంబర్స్ మెంట్ డబ్బులను విడుదల చేయకపోతే కాలేజీల నిరవధిక బంద్ తప్పదని కళాశాలల యాజమాన్యాలు వైస్ ఛాన్సలర్ కు మొరపెట్టుకున్నాయి. ఫీజు రీయెంబర్స్ మెంట్ బకాయిలు విడుదల కాని పక్షంలో కాలేజీలను నిరవధికంగా బంద్ చేస్తామని బుదవారం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య యాదగిరి రావుకు తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ ,పీజీ కళాశాలల యాజమాన్యాలు వినతి పత్రం అందజేశారు. వేల మంది విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పిన తమకు ఫీజు రీయెంబర్స్ మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం జాప్యం చేయడం న్యాయం కాదని అన్నారు. గత సంవత్సర కాలం నుండి సిబ్బంది జీతభత్యాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. భవనాల అద్దెలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లాలని వీసీ కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, కార్యదర్శి సంజీవ్, మారయ్య గౌడ్, శంకర్, నరాల సుధాకర్, జైపాల్ రెడ్డి, బాలాజీ, గిరి, శ్రీనివాస్, సుజన్ రెడ్డి, మలేహ, దుష్యంత్, రమణ, శ్రీనివాస్ రెడ్డి, శివాజీ, నవీన్, హరికృష్ణ సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం ఎంపీడీవో.





**రెంజల్, జనవరి 22(ప్రజాజ్యోతి ):** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో వెంకటెష్ జాదవ్ అన్నారు.రెంజల్ మండల కేంద్రం లోని బుధవారం రోజున దూపల్లి, కళ్యాపూర్, కిషన్ తాండ గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రేషన్ కార్డు కొరకు గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాచ్చని దరఖాస్తు చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందుతాయి అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి మాత్రమే వస్తాయని ఆయన సూచించి ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ ఐ రవికుమార్, స్పెషల్ ఆఫీసర్ వాజిద్ హుస్సేన్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏ పీ ఓ రమణ, పంచాయతీ కార్యదర్శులు నవీన్, సాల్మన్, సాయిబాబా, ఏపీఎం చిన్నయ్య, వైద్యాధికారి భాస్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగమే మనకు స్ఫూర్తి...

## బిజెపి మండల అధ్యక్షుడు జిర్ర మహిపాల్ యాదవ్




**ధర్పల్లి( ప్రజా జ్యోతి) 22 జనవరి** భారత రాజ్యాంగమే ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని బిజెపి మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ అన్నారు మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజు సంవిధాన్ గౌరవ బియాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ గత డెబ్బై సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి సరైన గౌరవం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి గౌరవిస్తూ అంబేద్కర్ కు భారతరత్న అవార్డు ప్రకటించడంతోపాటు ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుతుందని ఆయన గుర్తు చేశారు అంబేద్కర్ ఆశయ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని ఆయన అన్నారు కార్యక్రమానికి ముందు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి రామాలయంలో పూజలు నిర్వహించారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి డప్పులతో ఊరేగింపు నిర్వహించారు మహారాజుల కాలనీలో ప్రతి గుమ్మానికి వెళ్లి అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గురించి ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నల్ల పెంటన్న పాల్ది గంగా దాస్ చిలుక మహేష్ కర్క గంగారెడ్డి పస్కె రాజేష్ రాజశేఖర్ మల్లయ్య పాలెం సుమన్ కర్రల శ్రీకాంత్ అమృనాయక్ తాళ్ళరాము సంబేటి గంగాధర్ సాయిలు మహేష్ నరేష్ రాజు అశోక్ ప్రణయ్ జ్ఞానేశ్వర్ మోహిత్ అచ్యుత్ రాజ్ బిజెపి కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అన్నివేళలా

# అండగా ఉంటాం

### - ఎంపి అర్వింద్ ధర్మపురి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. బుధవారం నిజామాబాద్ లోని ఆయన కార్యాలయంలో అర్వింద్ ధర్మపురి బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా పార్లమెంట్ పరిధిలోని 33మంది బూత్ స్థాయి కార్యకర్తలకు 13.65 లక్షల చెక్కులను అసెంబ్లీ కన్వీనర్లు,మండలాల అధ్యక్షుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా



ఆయన విడుదల చేసిన ప్రకటనలో చనిపోయిన,వివాహమైన,నూతన గృహప్రవేశం,హాస్పిటల్ బిల్లులు తదితర కేసులకు తన ఫౌండేషన్ ద్వారా కార్యకర్తలకు తగిన సహాయం చేస్తానన్నారు. కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు ఎంపీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్లు,మండలాల అధ్యక్షులు,భారతీయ జనతా పార్టీ నాయకులు,ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 43వ డివిజన్ వార్డు సభలో


# స్థానికుల ఆగ్రహం

### ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులో మాజీ కార్పొరేటర్ విశాలినిరెడ్డి పేరు

### అధికారులను నిలదీసిన స్థానిక ప్రజలు, కార్పొరేటర్ స్రవంతిరెడ్డి






1/21/25, 9:41 AM
Indirammalndlu

| | | | | | |
|---|---|---|---|---|---|
| 102 | 248091/2685247 | సయ్యద్ కరీం | - | G I రేకుల కప్పు | ఇటుకల గోడ |
| 103 | 248091/306480 | జూనీ చంద్ కోర్ | రఘువీర్ | G I రేకుల కప్పు | ఇటుకల గోడ |
| 104 | 248091/2944206 | సబాఫాతిమా | మ(హ్తహీం ఖాన్ | G I రేకుల కప్పు | ఇటుకల గోడ |
| 105 | 248091/2763647 | ముస్కాన్ బేగం | ఇర్ఫాన్ ఖాన్ | G I రేకుల కప్పు | ఇటుకల గోడ |
| 106 | 248091/6969611 | చామకూర విశాలిని రెడ్డి | సి ప్రభాకర్ రెడ్డి | G I రేకుల కప్పు | ఇటుకల గోడ |
| 107 | 248091/635252 | పి చంద్రకళ | - | G I రేకుల కప్పు | ఇటుకల గోడ |
| 108 | 248091/631106 | నూర్జా | షేక్ అహ్మద్ | G I రేకుల కప్పు | ఇటుకల గోడ |
| 109 | 248091/1439291 | బొడ్డు నర్సింహారావు | - | G I రేకుల కప్పు | ఇటుకల గోడ |
| 110 | 248091/625711 | సి చంద్ర మణి | సి శ్రీనివాస్ | G I రేకుల కప్పు | ఇటుకల గోడ |
| 111 | 248091/1519735 | మద్దూరి లక్ష్మి | మద్దూరి గ్యాంగ్రం | G I రేకుల కప్పు | ఇటుకల గోడ |
| 112 | 248091/624237 | దౌలత్ సింగ్ | - | G I రేకుల కప్పు | ఇటుకల గోడ |
| 113 | 248091/1607438 | డోనకాంతి లత | దొనకంటి నర్సిములు | G I రేకుల కప్పు | ఇటుకల గోడ |
| | | | అబ్దుల్ సలీమ్ | G I రేకుల కప్పు | ఇటుకల గోడ |

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగరంలోని 43వ డివిజన్ ప్రజాపాలనలో స్థానిక ప్రజలు అధికారులను నిలదీశారు. ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం తర్వాత అర్హులైన వారికి రైతుభరోసా కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం వార్డు సభలు నిర్వహిస్తున్న విషయం తెల్సిందే. నగరంలోని పాత అంబేద్కర్ భవన్ లో జరిగిన 23వ డివిజన్ వార్డు సభలో ప్రజలు అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటి జాబితాలో స్థానిక మాజీ డివిజన్ కార్పొరేటర్ విశాలినిరెడ్డి పేరును 106 సీరియల్ నంబర్ లో పేర్కొనడం పట్ల ప్రజలు మండిపడ్డారు. ఇది వరకు రెండుసార్లు కార్పొరేటర్ గా, ఆమె భర్త చామకూర ప్రభాకర్ రెడ్డి నూడా చైర్మన్ గా పని చేశారు. వారిని ఇందిరమ్మ ఇండ్లకు లబ్దిదారుగా చేర్చడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారిని ఏ విధంగా అర్హులుగా చేస్తారని మండిపడ్డారు. అధికారులు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు చెత్తబుట్టపాలు చేశారని మండిపడ్డారు. అనర్హులను ఏ విధంగా జాబితాలో చేర్చారని సర్వే అంతా బూటకమని అన్నారు. సర్వే అంతా కాంగ్రెస్ నాయకుల కనుసన్నుల్లో జరిగిందని, అర్హులను వదిలేసి కాంగ్రెస్ కార్యకర్తలకు పేరు జాబితాలో ఉండడం నిదర్శనమన్నారు. తక్షణమే అనర్హుల పేర్లు జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# ట్రంప్ 'స్వర్ణ' స్వప్నం పగటి కలే!

చముురు ధరల పెరుగుదల ద్రవ్యోల్బణానికి ఒక ప్రధాన కారణం. చమురు ఉత్పాదక దేశాలు మినహా ప్రపంచవ్యాప్తంగా అమెరికాతో సహా అన్ని దేశాలకు ఈ ప్రాథమిక సూత్రం వర్తిస్తుంది. చమురు ధరలను సాకుగా చూపి 'డ్రిల్, బేబీ, డ్రిల్' అంటూ ఎన్నికల ప్రచారంలో డొనాల్డ్ ట్రంప్ హోరెత్తించారు, విజయం సాధించారు. అధ్యక్ష పదవీ బాధ్యతలు స్వీకరించిన వెన్వెంటనే చమురు ఉత్పత్తిపై ఆయన వ్యాఖ్యలు ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.ట్రంప్ సోమవారం నాడు రెండవసారి అధికారం చేపట్టిన మరుక్షణమే అమెరికాలో ఇంధన అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. స్వదేశంలో చమురు ఉత్పత్తిని ఇతోధికంగా పెంపొందించడంపై ట్రంప్‌కు ఉన్న ఆసక్తి, ఆయన ఇస్తున్న ప్రాధాన్యానికి ఆ ప్రకటన ఒక సంకేతం. అమెరికాలో చమురు ఉత్పత్తిపై ఉన్న నిషేధాజ్ఞలను తొలగించారుబీ చమురు ఉత్పదాకతకు అడ్డంకులు సృష్టిస్తున్న పర్యావరణ నిబంధనలకు పాతర పెట్టారు. అంతేకాకుండా కర్బన ఉద్గారాల తగ్గింపునకు ఉద్దేశించిన పారిస్ ఒడంబడిక నుండి వైదొలుగుతున్నట్లు ట్రంప్ ప్రకటించారు. పర్యావరణ పరిరక్షణ పేరిట ప్రజల ఇళ్ళ నుండి గ్యాసు లేదా చమురుతో నడిచే హీటర్లను కూడ తొలగించడానికి బైడెన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లుగా ఎన్నికల ప్రచారంలో ట్రంప్ ఎద్దేవా చేశారు. అందుకు తగినట్లుగా ట్రంప్ అధికారం చేపట్టిన వెంటనే పర్యావరణ పరిరక్షణకు సంబంధించి బైడెన్ తీసుకున్న అనేక నిర్ణయాలను రద్దు చేశారు. రష్యా %-% ఉక్రెయిన్ యుద్ధం ఫలితంగా చమురు ధరలు పెరిగిపోయాయి. ఆ ధరలను నియంత్రించేందుకు అమెరికా తన ముందస్తు నిల్వల నుంచి భారీ పరిమాణంలో చమురును మార్కెట్‌లోకి విడుదల చేసింది. దీంతో చమురు నిల్వలు తగ్గి, గత 40 సంవత్సరాలలో ఎన్నడూ లేని రీతిలో కనిష్ఠ స్థాయిలోకి పడిపోయాయి. అందుకే తాను పూర్తి స్థాయి సామర్థ్యానికి నిల్వలను పునరుద్ధరిస్తానని ట్రంప్ ప్రకటించారు. 1973 అరబ్ %-%ఇజ్రాయిల్ యుద్ధం అనంతరం అరబ్బు దేశాలు అమెరికాకు చమురు ఎగుమతులపై నిషేధం విధించాయి. పర్యవసానంగా చుట్టుముట్టిన సమస్యలను అధిగమించేందుకై అమెరికా ముందస్తు చమురు నిల్వల



వి ద ,ా ఎా ని ౖ ప్రారంభించింది. అమెరికా గత కొద్ది కాలంగా చమురు, సహజ వాయువు ఉత్పత్తిలో రష్యా, అరబ్బు దేశాలను మించిపోయింది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తరువాత రష్యాపై ఆంక్షల వలన సహజ వాయువు ఉత్పత్తిలో అమెరికా ప్రపంచ అగ్రగామిగా నిలిచింది. అదే విధంగా చమురు ఉత్పత్తిలో కూడ సౌదీ అరేబియాను ప్రస్తుతానికి అధిగమించింది. భూగోళం మీద కేవలం అమెరికాలో మాత్రమే అత్యధికంగా చమురు, సహజవాయువు నిల్వలు ఉన్నాయని, వీటిని యావత్తు ప్రపంచానికి ఎగుమతి చేయడం ద్వారా అమెరికాలో స్వర్ణయుగానికి నాంది పలుకుతామని ట్రంప్ తన ఎన్నికల ప్రచారంలో పదే పదే చెప్పారు. మొదటిసారి అధ్యక్షుడుగా ఉన్నప్పుడు కూడా చమురు ధరల విషయమై ట్రంప్ అనేక ప్రగల్భాలు పలికారు. ట్రంప్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నా చమురు ధరల విషయంలో గల్ఫ్ దేశాలు అమెరికాకు చుక్కలు చూపించాయి. తమ వ్యూహాత్మక విధానంతో అమెరికా చమురు సంస్థలను దాదాపుగా దివాలా తీయించాయి. ఇది ఎవరూ విస్మరించలేని వాస్తవం. సరఫరా %-% డిమాండ్ సూత్రంతో నడిచే మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో ధరలను నియంత్రించడం అంత సులువు కాదు. చమురు వినియోగంలో భారత్, చైనా సహా ఆసియా దేశాలది సింహభాగం. అయితే అమెరికాలోని చమురు ఉత్పాదక రాష్ట్రాల నుంచి ఈ దేశాలకు భారీ నౌకలలో చమురు రవాణా వ్యవధి ఇంచుమించు రెండు నెలలు. అమెరికా తక్కువ ధరకే చమురు విక్రయించినా దూరం కారణాన రవాణా వ్యయం అత్యధికంగా ఉంటుంది. పైగా అమెరికా చమురు తేలిక రకమైంది. దాన్ని శుద్ధి చేయడం సాంకేతికంగా భారత్ తదితర ఆసియా దేశాల రిఫైనరీలకు అంత సులభం కాదు. ఈ కారణాన వెనీజులా చమురు ఆధారిత దేశీయ అంబానీ, ఎస్సార్ రిఫైనరీలు అంతగా రాణించలేకపోతున్నాయి. వీటన్నింటికీ మించి అమెరికాలో చమురు ఉత్పాదక వ్యయం అరబ్ దేశాలతో పోల్చితే అధికంగా ఉంటుంది. పీపా చమురు ఉత్పత్తికి అమెరికాలో సగటున 50 నుంచి 70 డాలర్లు ఖర్చు అవుతుంది. అదే అరబ్ దేశాలలో అయితే పీపా చమురు ఉత్పత్తి వ్యయం సగటున 10 డాలర్లకు మించదు. ఉత్పాదక వ్యయం తక్కువగా ఉండడంతో పాటు వినియోగ దేశాలకు భౌగోళికంగా అనుకూలమైన ప్రాంతాలు కావడంతో అరబ్ దేశాలు అమెరికా ఎగుమతి ఆకాంక్షలపై నీళు ౣ చల్లుతున్నాయి. డ్రిల్, బేబి, డ్రిల్ అనేది నిస్సందేహంగా ఆకర్షణీయమైన రాజకీయ నినాదం. అయితే వ్యాపారాత్మక దృష్టితో చూసినప్పుడు అది ఆత్మహత్యా సదృశమని చెప్పక తప్పదు. ఎక్కువగా డ్రిల్లింగ్ చేసి ఉత్పత్తి చేస్తే సరఫరా%-%గిరాకీ సమతౌల్యం దెబ్బతిని డ్రిల్లింగ్ చేసే సంస్థలు నష్టపోతాయి. అమెరికా తీర ప్రాంతాలలో చమురు వెలికితీతపై పర్యావరణ పరిరక్షణ కొరకు బైడెన్ ప్రభుత్వం విధించిన ఆంక్షల వలన తమ వ్యాపారాలు దెబ్బతినడంతో అమెరికన్ చమురు సంస్థలు ట్రంప్‌కు అండగా నిలిచాయి కానీ తాము నష్టపోవడానికి మాత్రం కాదు. చమురు సంపాదనతో అమెరికాలో స్వర్ణయుగానికి నాంది పలుకుతానని ట్రంప్ ప్రకటించడం ముదావహమే కానీ సకల దేశాలూ తమ చమురునే కొనుగోలు చేయాలనే నిర్బంధ వైఖరే ఆక్షేపణీయం. అంతర్జాతీయ చమురు వ్యాపారంలో (అరబ్ దేశాల పెత్తనం ఉన్న) ఒపెక్ కూటమి వాటా 60 శాతానికి పైగా ఉన్నది. భూగోళంపై చమురు నిక్షేపాలలో 72 శాతం ఈ కూటమి సభ్య దేశాలలోనే ఉన్నాయి. అమెరికా ఎన్నటికీ ఈ కూటమి దేశాలతో పోటీపడలేదు.